keratam.in www.digital.keratam.in

కెరటం

శుక్రవారం, 22 డిసెంబర్ 2022 పేజీలు 08

# నేడు సింగరేణి డే

- భారీగా ఏర్పాట్లు చేసిన సింగరేణి సంస్థ
- విద్యుత్ దీపాలతో మిరుమిట్లుగొలుపుతున్న కార్యాలయాలు
- సాయంకాలం సందడి చేయనున్న సాంస్కృతిక కార్యక్రమాలు

6

## హలో యువత

# ఛలో ఖమ్మం

- కేరళ సీఎం రాక
- 29న ఖమ్మంలో వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ
- రెడ్ షర్ట్ కవాతుని జయప్రదం చేయండి
- డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపు
- ఏన్కూర్ లో యువతకి రెడ్ షర్ట్ కవాతు ట్రైనింగ్ ప్రిపరేషన్ కార్యక్రమం

5




## నేడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా

శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)

నేడు ఉదయం 9 :00గంటలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ అనం తరం మహా ధర్నా కార్యక్ర మం ఉంటుందని, ఈ మహా ధర్నా కార్యక్రమానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు ఉదయం 9:00 గంటలకల్లా ఎల్ఐసి ఆఫీస్ పక్కన ఉన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యానికి తప్పకుండా చేరుకొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరింది.



## అర్ధ సంవత్సరంలోకి అడుగుపెట్టిన

# వరద బాధితుల ఆందోళన

- ముఖ్యమంత్రి హామీ ఏమైంది?
- 437 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు కేటాయించాలి
- న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు



**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

వరద బాధితుల ఆందోళనను అణచివే యడానికి స్థానిక ప్రజలకు, వరద బాధితులైన నిరుపేదలు, ఆదివాసి గిరిజనులకు మధ్య గొడవలు సృష్టించేందుకు, శాంతిభద్రతల సమస్యగా చూపేందుకు ప్రభుత్వం, ఫారెస్ట్ అధికారులు ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకోవాలని, ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వం ఇలాంటి పద్ధతులు మానుకోవాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదు నెలలకు పైగా (130 రోజులు) శాంతియుతంగా నడుస్తున్న వరద బాధితుల ఆందోళన శిబిరాన్ని తొలగించి గుడిసెలు పీకి వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గురువారం వరద బాధితులను ఉద్దేశించి న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆవునూరి మధు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కెసిఆర్ గత ఐదు నెలల క్రితం గోదావరి వరదల సందర్భంగా ముంపు ప్రాంత ప్రజలకు మేరక ప్రాంతంలో నివాస స్థలాలు కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని వరద బాధితుల పోరాట కమిటీ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగు తుందని తెలిపారు. గత 130 రోజులుగా వరద బాధితులు, నిరుపేదలు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. శాంతియుతంగా ప్రజా స్వామ్య పద్ధతిలో జరుగుతున్న వరద బాధితుల ఆందోళనను పక్కదారి పట్టించేందుకు, ప్రజల మధ్య వైశమ్యాలు రెచ్చగొట్టి చేతులకు మట్టి అంటకుండా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని వెల్లగొట్టేందుకు ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వం కుట్రలకు పాల్పడు తుందని విమర్శించారు. ఇలాంటి తప్పుడు పద్ధతులు అవలం బించి రెచ్చగొట్టే చర్యలకు పాలు పడవద్దని, ఇప్పటికైనా ఫారెస్ట్ లో కలిపిన 437 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిని వరద బాధితులకు, నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరద బాధితుల ఆందోళ నను తప్పుడు పద్ధతుల్లో అణచివేయాలని చూస్తే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె ఉమర్, అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజ కృష్ణ , బండ్ల వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్, వై ఎస్ రెడ్డి, వరద బాధితుల పోరాట కమిటీ నాయకులు, వరదబాధితులు, నిరుపేదలు పాల్గొన్నారు.








## టిఏజీఎస్ రాష్ట్ర మహాసభలు

# విజయవంతం చేయాలి

**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

సంస్కృతి పరిరక్షణ, స్వయం పాలన, హక్కులకై పోరాటం నినాదంతో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టిఏజీఎస్) రాష్ట్ర 3వ మహాసభలు మార్చిలో భద్రాచలంలో జరగనున్నాయని మహాసభల విజయవంతం మేధా వులు, విద్యావేత్తలు, విద్యార్థులు, అభ్యుదయ వాదులు సహకరించాలని తెలం గాణ ఆదివాసి గిరిజన సంఘం(టిఏజీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సరియం కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇల్లందు సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు, ఉద్యోగులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన రాష్ట్ర మహాసభలు చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించడం కోసం ఈ మహాసభలు నిర్వ హించడం జరుగుతుందని ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయ బడిన ఆదివాసి ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ మహాసభలు ఆదివాసి ఉద్యమాలకు కేంద్రంగా ఉన్న భద్రా చలం పట్టణంలో మార్చిలో జరగనున్నయని దీనిలో ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయ కులు, రాష్ట్ర నాయకులు పాల్గొనడం ఉన్నా రని మహాసభల జయప్రదం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వజ్జా రామారావు, జిల్లా అధ్యక్షులు వజ్జా సురేష్, కొడెం బోస్, కోరం ముత్యాలు, పినబోయిన వెంకన్న, కుంజా భద్రం తదితరులు పాల్గొన్నారు.





## ఏడవల్లి కృష్ణకు ఘన సత్కారం

**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

ఎన్ఎండీసీ/ఐఎన్‌టీయూసీ నాయకులు టీపిసిసి జనరల్ సెక్రటరీ ఏడవల్లి కృష్ణని ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం టిపిసిసి జనరల్ సెక్రటరీ ఏడవల్లి కృష్ణ నివాసంలో ఎన్ఎండీసీ/ఐఎన్‌టీయూసీ నాయకుల అధ్వర్యంలో టిపిసిసి జనరల్ సెక్రటరీగా ఏడవల్లి కృష్ణకి పదవి వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించారు ఇలాంటి మరెన్నో పదవులు అదిరోష్టించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ బాలు నాయక్, జనరల్ సెక్రెటరీ జీ.ప్రసాద్, అగారతయ్య, లక్ష్మణ్, రంగయ్య, కోటేశ్వరరావు, అమీర్, తులసి రామ్, చంద్రగిరి సత్యనారాయణ, రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిద్రమత్తులో డిజీటీ,డిజీఈటీ..

**(ఐటీఐ కళాశాలలపై వామిక ప్రత్యేక కథనం)**

నైపుణ్య భారతం పారిశ్రామిక శిక్షణా కేంద్రాల్లో, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలల్లో రూపుదిద్దుకుంటుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు.కానీ ప్రభుత్వాలు ఆయా శిక్షణా కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాల్సిన అవసరం, ఎంతైనా ఉంది. అదే తరుణంలో కనీస సదుపాయాలు లేకుండా లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రైవేటు ఐటిఐ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకో వాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉంది. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా వ్యాప్తంగా 3 ప్రభుత్వ ఐటిఐ కళాశాలలు, 20 ప్రైవేట్ ఐటిఐ కళాశాలలు ఉన్నాయి. ప్రభుత్వ ఐటిఐ కళాశాలల్లో టాయిలెట్స్, మంచినీరు, కంప్యూటర్ ల్యాబ్స్,వర్క్ షాప్స్,ఫైర్ సేఫ్టీ వంటి తదితర మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు, సరియైన బోధనా సిబ్బంది లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇక ప్రైవేటు కళాశాలల సంగతి చెప్పనవసరమే లేదు, స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ అర్హత కలిగిన మరియు పది పాసై కాస్త చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను దొరక బట్టి అడ్మిషన్ల సందర్భంలో విద్యార్థులకు మోసపూరిత వాగ్దానాలు చేసి "ఏరు దాటే దాకా ఓడ మల్లన్న, ఏరు దాటినంక బోడి మల్లన్న"అన్న చందంగా నిబంధనలు తుంగలో తొక్కి విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ అర్హత కలిగిన విద్యార్థుల దగ్గర నుండి







- ప్రైవేటు ఐటిఐ కళాశాలల దందా
- నిబంధనలకు తూట్లు....
- ఇష్టానుసారంగా అనుమతులు
- ప్రైవేటు కళాశాలల్లో డిజీటి,డిజిఈటీ తనిఖీలు లేవు
- ప్రైవేటు కళాశాలల్లో బోధనా సిబ్బంది లేరు....
- విస్తుపోయి విద్యార్థులు తరగతులకు గైర్హాజరు

ట్యూషన్ ఫీజు మాత్రమే కాక అదనంగా వేల రూపాయలు వసూళ్లు చేస్తున్నారు.జిల్లా పారిశ్రామిక ప్రాంతమని తప్పుడు పద్ధతుల్లో అనుమతులు పొంది,ఇష్టా రాజ్యాంగా కళాశాలలు నిర్వహిస్తున్నారు,తప్పుడు పద్ధతుల్లో నకిలీ దృవీకరణ పత్రాలు సమర్పించి అనుమతులు పొందిన ప్రైవేట్ కళాశాలలు చాలానే ఉన్నాయి. ప్రైవేటు పారిశ్రామిక శిక్షణా కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవు. మంచినీరు, టాయిలెట్స్, కంప్యూటర్ ల్యాబ్స్,వర్క్ షాప్స్,డ్రాయింగ్ హాల్స్,ఫైర్ సేఫ్టీ,ఫస్ట్ ఎయిడ్ రూం, ఆటస్థలం,లైబ్రరీ,తరగతి గదులకు ఇంటర్నెట్ సదుపాయం మచ్చుకు కూడా కానరావు. బిల్డింగ్స్ డిజీటీ,డిజీఈటీ(డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్) నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారు,తరగతి గదుల కొలతలు నిబంధనల మేరకు ఉండవు,ఒక్కో కంప్యూటర్ ల్యాబ్ లో కనీసం 10 కంప్యూటర్స్ ఉండాలన్న నిబంధన ఏ కళాశాలలో కూడా పాటించరు.విద్యార్థుల నైపుణ్యాలు పెంచేందుకు అవసరమైన వర్క్ షాప్స్ మరియు వాటిల్లో అవసరమైన మెషీనరీ ఎక్కడా లేవు.ఏ ఒక్క ప్రైవేటు కళాశాలలో కూడా రోజువారీ తరగతులు నిర్వహించడం లేదు,క్లాసులు వినేందుకు వచ్చిన విద్యార్థులను వారికి ఏ బోధన చేయకుండానే తిరిగి వెనక్కు పంపిన కళాశాలలు జిల్లాలో ఎన్నో ఉన్నాయి. ఇటువంటి అరకొర సౌకర్యాలతో కూడిన కళాశాలల్లో చదువుకొని విద్యార్థులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలలుగన్న నైపుణ్య భారతాన్ని ఎలా నిర్మించగలరన్నదే ప్రశ్న.

పరీక్షల సమయంలో విద్యార్థుల నుండి ప్రైవేటు కళాశాలలు డబ్బులు పెద్ద మొత్తంలో తీసుకొని,పరీక్షలు తామే పుస్తకాలు దగ్గర పెట్టి నకళ్ళు రాయిస్తారు.గత కొంత కాలంగా పరీక్షలు ఆన్లైన్లో నిర్వహిస్తుండటంతో ఈ పరిస్థితుల్లో కొంత మార్పు వచ్చింది.ప్రైవేట్ ఐటిఐ కళాశాలల్లో డీజీటీ తనిఖీలు నిర్వహించడం మానేసింది, డిజిటిలో కొందరు ప్రైవేటు కళాశాలలతో కుమ్మక్కై ముడుపులు చెల్లించడంతో, కళాశాలలోని సౌకర్యాల గూర్చి పై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. స్టాండింగ్ కమిటీ ఎక్కడా జిల్లాలో తనిఖీలు నిర్వహించలేదు.కళాశాలల్లోని సౌకర్యాల గూర్చి డిజీటి స్టాండింగ్ కమిటీ ప్రతియేటా నిర్వహించే తనిఖీలు సూత్రబద్ధంగా నిర్వహించవలసిన అవసరం ఉంది. విద్యార్థులను నైపుణ్యవంతమైన పౌరులగా తీర్చిదిద్దేందుకు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనపై విస్తృతంగా చర్చ జరపాలి.ఐటీఐ చదివిన విద్యార్థులు ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా,వారి చదువులు దేశ ఉత్పత్తిరంగానికి ఉపయోగపడేలా ఉండాలి. విద్యార్థు లకు ప్రయోగశాలల్లో,వర్క్ షాప్ లలో అవసరమైన మెషీనరీ తెప్పించాలి,నూతన అంశాలపై పరిశోధనలు జరపాలి.ఇది జరగాలంటే నిబంధనలకు లోబడి పని చేయని ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.లేదంటే స్కిల్ ఇండియా నినాదానికి సార్ధకత లేనట్లే.ఇప్పటికైనా డిజిటీ రీజినల్ డైరెక్టర్ జిల్లాలోని ప్రైవేటు కళాశాలలపై దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు నిబంధనలకు లోబడి పనిచేయని కళాశాలలపై తక్షణ కర్తవ్యంగా గుర్తింపు రద్దుకు చర్యలు తీసుకోవాలి.



బి వీరభద్రం
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి
భద్రాద్రి కొత్తగూడెం

# ఏర్పాట్లు అదరగొట్టాలి

- పనులన్నీ త్వరగా పూర్తి చేయించాలి
- కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేశ్
- రుద్రంపూర్ సి.ఈ.ఆర్. క్లబ్, గౌతంపూర్ కమ్యునిటీ హాల్, ప్రగతి వనం పర్యవేక్షణ



**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

రుద్రంపూర్ సి.ఈ.ఆర్. క్లబ్, గౌతంపూర్ కమ్మునిటీ హాల్, ప్రగతి వనంను కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేశ్ గురువారం సాయంత్రం పర్యవేక్షించినారు. సి.ఈ.ఆర్. క్లబ్, గౌతంపూర్ కమ్మునిటీ హాల్ను పరిశీలించి దానిలో చేపట్టవలసిన సివిల్ పనులను సివిల్ డిపార్ట్మెంట్ వారికి తెలియజేసి, పనులన్నీ త్వరగా పూర్తి చేయించాలని సివిల్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించినారు. అలాగే డిసెంబర్ 23న నిర్వహించబడుతున్న సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రగతి వనం, రుద్రంపూర్ గ్రౌండ్ నందు జరుగుతున్న పనులను పర్యవేక్షించి, అధికారులకు, సిబ్బందికి సలహాలను, సూచనలను ఇచ్చి, త్వరగా పనులన్నీ త్వరత గతిన పూర్తి చేయాలని ఆదేశించినారు. అదే విధంగా నేటి సాయంత్రం జరుగబోవు సంస్కృతిక కార్యక్రమాలకు అధిక సంఖ్యలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని రోజు వారి ఒత్తిడి నుండి ఆట విడుపు పొందాలని కోరారు. వీరితో పాటు కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ హాజరు అయినారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేశ్, కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్.ఓ. టు జి.ఎం. ఆర్. నారాయణరావు, ఏ.జి.ఎం. (సివిల్) సూర్యనారాయణ, డి.జి.ఎం. ఆర్.సి.హెచ్.పి. వెంకటేశ్వర్లు, సీనియర్ పి.ఓ. లు మజ్జి మురలి, జి. సుధాకర్, ఎం.శ్రావణ్ కుమార్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్ ,గోపు కుమార్, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, నిమ్మల రాజు , టిఆర్ఎస్ రాజు, కుమార్, రాజశేఖర్, మహేష్, చిన్ని,సివిల్ డిపార్ట్మెంట్, ఎలెక్ట్రికల్ అధికారులు మరియు సిబ్బంధి పాల్గొన్నారు.



## మన ఊరు మన బడి పనులు

# నత్తనడకనే..!?

- అధికారుల పర్యవేక్షణ లోపం కారణం
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు
- ప్రజాధనాన్ని దుర్వినియోగం కానియ్యకుండా చూడాలి
- ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈ పనులు చేపట్టాలి
- పీడీఎస్‌యూ చర్ల మండల నాయకులు మునిగెల శివ ప్రశాంత్
- 23 పాఠశాలలలో పలు పాఠశాలలను పీడీఎస్‌యూ బృందం సందర్శన




**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**
నత్తనడకన మన ఊరు మన బడి పనులు నడుస్తున్నాయని, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ప్రజాధనాన్ని దుర్వినియోగం కానియ్యకుండా చూడాలని, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈ పనులు చేపట్టాలని పీడీఎస్‌యూ చర్ల మండల నాయకులు మునిగెల శివ ప్రశాంత్ అన్నారు. చర్ల మండలంలో మన ఊరు మన బడి కార్యాచరణకు సంబంధించిన 23 పాఠశాలలలో పలు పాఠశాలలను పీడీఎస్‌యూ బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్ యూ చర్ల మండల నాయకులు మునిగల.శివప్రసాంత్ మాట్లాడుతూ మండలంలోని 23పాఠశాలలకు మన వురు మన బడి క్రింద నిధులు సుమారుగా 3కోట్ల 15 లక్షల రూపాయలు మంజూరు అయినాయి. ఈ డబ్బుని పాఠశాల ఛైర్మెన్ తీర్మానంతో కాంట్రాక్టర్లుకి ఈ అభివృది పనులు అప్పగించారు. పాఠశాలలో మేజెర్‌గా 23 స్కూల్‌లో కరెంట్ నీటి సమస్య మేజర్ మైనర్ రిపేర్లు డైనింగ్ రిపేర్లు మాత్రమే ఈ డబ్బులని ఉపయోగించాలని ఆదేశాలు ఇచ్చారు ఈ పనులలో నాణ్యత లేకపోవడనికి పర్యవేక్షణ లోపమే కారణమని తెలిపారు. చర్ల హై స్కూల్ 52 లక్షల రూపాయలు మంజూరు అయినా దానిలో కాంపౌండ్ వాల్ లేకపోవడం దారుణం అని అన్నారు. కాంట్రాక్టర్ల కమిషన్ కోసం కాకుండా పాఠశాలల అభివృధి కోసం పాటుబడాలని డిమాండ్ చేశారు లేనియెడల పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు బాలు, వంశీ, పవన్ అభిషేక్ రాము పాల్గొన్నారు.








## నునావత్ రమేష్‌ను అభినందించిన

# టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండలం ఈ నెల 9వ తారీఖున ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన నునా వత్ రమేష్‌కు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అందించిన ప్రశంసా పత్రాన్ని పీసీసీ సభ్యులు నాగా సీతారాములు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపల్లి. శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే అబీద్ ,జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీం పాషా , సుజాతనగర్ మండల ఓబిసి అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల.శ్రీనివా సరెడ్డి, ధారావత్ శ్రీను యువజన కాంగ్రెస్ నాయకులు సురేష్ గుప్తా,తేజావత్ సాయి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ డీ.ఎల్.ఆర్ కార్మికులకు నూతన వస్త్రాలు అందజేత

**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**
కొత్తగూడెం ఏరియాలోని వర్క్ షాప్ నందు ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సామ్యూల్ సుధాకర్, "క్రిస్మస్ ఫెస్టివల్"ను పురస్కరించుకొని మహిళ డీ.ఎల్.ఆర్ కార్మికులకు వర్క్ షాప్ హెచ్.ఓ.డి, టి.శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా టిబిజికేస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, పాల్గొని నూతన వస్త్రాలను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ వర్క్ షాప్ నందు మహిళ డిఎల్ఆర్ ఉద్యోగినులకు వస్త్రాలు పంచడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ పండుగను సెలబ్రేట్ చేసుకో వాలనె ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. క్రైస్తవ సోదరులందరూ ఏసుక్రీస్తు చెప్పిన విధంగా క్షమా, దయాగుణం కలిగి ఉండాలని ప్రజలందరినీ ప్రేమించాలని చెబుతూ క్రైస్తవ సోదరు లందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష, చెరిపల్లి నాగరాజు, పొదిల శ్రీనివాసరావు,మురాద్,వై.రవి, సీనియర్ అసిస్టెంట్ అల్లి విల్సన్, యం.ఈ.తిమోతి, భానుచందర్, శామ్యూల్ సుధాకర్, సంఘవిర ఐమన్స్, రూపట్ కుమార్, కరుణాకర్, శివరాం,వై. ఈశ్వర్, పి.ఆర్.సి.రెడ్డి, సముద్రాల శ్రీనివాస్, బాబుదిన్, శ్రీమన్నారాయణ, బి.గోపాల్, కె.వి.రెడ్డి, జయరాజ్, పద్మ, చరిత, రజిత, వాసంతిక, ఉద్యోగులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## పీవీకే5గనిలో సెమీ క్రిస్టమస్ వేడుకలు

**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**
పీవీకే 5గని యందు క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో సెమీ క్రిష్టమస్ వేడుకలు గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథులు ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, టిబిజికెఎస్ ఏరియా వైస్ ఎండీ రజాక్, ఏజెంట్ బి.రవీందర్ హాజరై నారు. క్రిస్టిమస్ పండుగ ప్రాముఖ్యతను పాస్టర్ జాషువా వివరించడం జరిగినది. ముఖ్యఅతిథులు మాట్లాడుతూ అన్ని మతాలకు సంబందించిన పండుగలను కార్మికులు, అధికారులు, సోదరా బావంతో అందరు కలసిమెలసి జరుపుకోవడం సింగరేణి గొప్పతనం అని కొనియాడినారు.దేవుని బిడ్డలమైన మనం ఈర్శ్య ద్వేషాలు లేకుండా ప్రేమభావంతో మెలగాలని తెలిపినారు. ఈ కార్యక్రమానికి హాజరైనవారు సేఫ్టీ ఆఫీసర్ షాకీర్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, సామ్యూల్ ప్రతాప్, శ్రీకాంత్, పిట్ సెక్రటరీ చిలక రాజ య్య, రమ ణయ్య, రఘు, నాగేశ్వరావు,బండారి సైమన్, హాజరయ్య, మోహన్, వినోద్, సాహుల్, శ్యామ్,సకినాల సమ్మయ్య, సవీర్, సాంబయ్య, కృష్ణ, సంబమూర్తి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# హలో యువత 29న

# ఛలో ఖమ్మం

- కేరళ సీఎం రాక
- 29న ఖమ్మంలో వేలాది మందితో జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభ
- రెడ్ షర్ట్ కవాతుని జయప్రదం చేయండి
- డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపు
- ఏన్కూర్ లో యువతకి రెడ్ షర్ట్ కవాతు ట్రైనింగ్ ప్రిపరేషన్ కార్యక్రమం



**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈ నెల 29న ఖమ్మం యస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ డిగ్రీ కాలేజి గ్రౌండ్స్‌లో జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభ, రెడ్ షార్ట్ కవాతు వేలాది మందితో జరుగుతుందని, హలో యువత ఛలో ఖమ్మంకి యువత, ప్రజలు బయల్దేరి రావాలని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక కార్మిక, కర్షక భవన్ నందు యువతకి రెడ్ షర్ట్ కవాతు ట్రైనింగ్ ప్రిపరేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిధిగా కేరళ ముఖ్యమంత్రి కామ్రేడ్ పినరాయ్ విజయన్, మాజీ పార్లమెంట్,శాసన సభ్యులు తమ్మినేని.వీరభద్రం, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వేలాది మంది యువతితో రెడ్ షర్ట్ కవాతు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. కేరళ కమ్యూనిస్టుల పరిపాలన దేశానికే రోల్ మోడల్‌గా ఆదర్శంగా నిలిచిందని, అక్కడ యువతకు ఉద్యోగాల కల్పనలో కాని స్థానిక పరిశ్రమల ఏర్పాటుతో ఎన్నో అవకాశాలను కల్పించిందని ఆయన అన్నారు. దేశంలోనే కార్పొరేట్ స్థాయిలో విద్య, వైద్యం ప్రతి పేదవాడికి అందిస్తున్న ఏకైక రాష్ట్రం కేరళ అన్ని అలాంటి మోడల్‌ని దేశ వ్యాప్తంగా తెలంగాణలో కూడా అమలు చేయాలని, అన్నిటికీ రోల్ మోడల్‌గా ఉన్న కేరళ కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. అలాంటి రాష్ట్రనికి ముఖ్యమంత్రిగా ఉన్న సిఎం ఖమ్మం వస్తున్నాడని, ఈ బహిరంగ సభలో, ప్రదర్శనలో, రెడ్ షర్ట్ కవాతు కార్యక్రమంలో నేటి యువత, ప్రజలు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ కార్యక్ర మంలో డి.వై.యఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యులు షేక్. పాషా, నాయకులు సాయి, అద్మారావు, అన్వేష్, సాయి తేజ,వంశీ, పవన్,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

## ఎస్ఎస్‌డబ్ల్యు ఐఎఫ్‌టియు రీజియన్ అధ్యక్షులు పి.సతీష్



**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

సింగరేణి వ్యాప్తంగా సుమారు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణిలో విధులు నిర్వహిస్తున్నారని వీరు గత 15 20 సంవత్సరాలు నుండి వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారని సింగరేణి యాజమాన్యం వీడికి ఇవ్వాల్సిన వేతనాలను సరిగా ఇవ్వకుండా సమాన పనికి సమానంగా వేతనాలు ఇవ్వకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారు అని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఇఫ్టూ కొత్తగూడెం రీజీయన్ అధ్యక్షులు పి.సతీష్ పేర్కొన్నారు. రైటర్ బస్తిలో జరిగిన సమావేశంలో పి,సతీష్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో మాత్రం సవతి తల్లి ప్రేమ అవలంబిస్తుందని మండిపడ్డారు. ఒకపక్క సింగరేణి డేలు సింగరేణి ఉత్సవాల నిర్వహిస్తూ వేల కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్న యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లలక్షవైకరి చూపిస్తూ వారి వేతనాలు పెంచే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అనారు. గత మూడు నెలలుగా నెలల క్రితం సింగరేణిలో జేఏసీగా సమ్మె నిర్వహించినప్పటికీ సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాల నేటికీ అమలు చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందని అనారు. ఒప్పందాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు సంధ్య .కృష్ణ .పద్మ, భగవాన్, నాగలక్ష్మి, రామక్రిష్ణ. పూర్ణ,భుషణం. రాజేశ్వరి తదితరులు పాల్గొనారు.



# సివిల్ సప్లయీస్ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవి

### కార్మికుల వేతనాలు పెంచుకుంటే సమ్మె ఉధృతిని పెంచుతాం

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ

**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

సివిల్ సప్లయీస్ హమాలి కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని, వాటిని పరిష్కరించి సమ్మెను నివారించాలని, లేనిపక్షంలో సమ్మె ఉధృతిని పెంచుతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ హెచ్చరించారు. వేతనాల పెంపు, సమస్యల పరిష్కారం కోసం సివిల్ సప్లయీస్ విభాగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి ఎనిమిదో రోజుకు చేరింది. దీక్షల శిబిరాన్ని సందర్శించిన అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ ఎనిమిది రోజులుగా కార్మికుల సమ్మె చేస్తుంటే సీల్ సప్లయీస్ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఏడాదికాలంగా పాత వేతనాలనే అమలు చేస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రమాదాల బారిన పడిన కార్మికులకు ఎలాంటి పరిహారం చెల్లించే పరిస్థితి లేనందున తక్షణమే బీమా సౌకర్యం కల్పించాలని, ఇప్పటివరకు ఉన్న ప్రావిడెంట్ ఫండ్ పూర్తి వివరాలను కార్మికులకు అందించాలని కోరారు. హమాలి కార్మికుల సంక్షేమం కోసం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు తరహాలో హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు టీ.సారయ్య, వేలిసాల రమణయ్య, జి.వెంకన్న, వై.అప్పారావు, ఎస్.అప్పారావు, సమ్మయ్య ఇతర కార్మికులు పాల్గొన్నారు.




# ఉత్సాహంగా దీపాలంకరణ ఆటల పోటీలు

**శామ్, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని లేడీస్ క్లబ్ ఆద్వర్యములో ఆర్.సి.ఓ.ఏ. క్లబ్ నందు దీపాలంకరణ, ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమ్మనికి ముఖ్య అతిదులుగా సేవా అధ్యక్షురాలు జక్కం వాణి రమేశ్, ఎస్. పల్లవి చంద్రశేఖర్, డి.హరిణి సత్యనారాయణ రావు విచ్చేశారు. ముందుగా సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఈ సంబురాలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో లేడీస్ క్లబ్ మహిళలు దీపాలంకరణ, వివిధ ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వారు మాట్లాడుతూ సింగరేణి తెలంగాణకు అదే విధంగా దేశానికి తలమానిక అని దీనిని సంరక్షించుకోవలసిన భాద్యత మన అందరి పై ఉందని, దీనికై మన వంతు కృషిని ఎల్లప్పుడు అంధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు జక్కం వాణి రమేశ్, ఎస్. పల్లవి చంద్రశేఖర్, డి. హరిణి సత్యనారాయణ రావుతో పాటు లేడీస్ క్లబ్ సెక్రెటరీ మాధవి నారాయణ రావు,ఇతర లేడీస్ క్లబ్ మహిళలు పాల్గొన్నారు.

